క్రీడలతో మానసికోల్లాసం

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్

గుడిహత్నూర్, జనవరి 5 : క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కమలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్ క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ప్రతి గ్రామంలో క్రీడాస్థలం గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. పల్లెల్లో టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అడిగిన వెంటనే మొదటి బహుమతి కింద రూ.30వేలు బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఇవ్వడంతో ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీతాగోంది ఉప సర్పంచ్ అరుగుల సంతోష్‌గౌడ్ రెండో బహుమతి కింద రూ.20 వేలు ప్రకటించడంతో ఆయనను క్రీడాకారులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డిగంబర్, బీఆర్ఎస్ నాయకులు ఆశన్న యాదవ్, దేవన్న, జంగు, పాటిల్ రాందాస్, భీంరావ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా గిరిజన భవనం

కుమ్రం భీం చౌరస్తాలోని గిరిజన భవనంలో తాగి పడేసిన మద్యం సీసాలు

నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని గిరిజనులకు సంబంధించిన శుభకార్యాలు, సభలు, సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించుకునే విధంగా అన్ని హంగులతో పట్టణ శివారులోని కుమ్రం భీం చౌరస్తాలో బీఆర్ఎస్ హయాంలో రూ. 1.10 కోట్లతో గిరిజన భవనం నిర్మించారు. ప్రస్తుతం భవనంపై పర్యవేక్షణ లేక పోవడంతో మందుబాబులకు అడ్డగా నిలుస్తోంది. అక్కడ తాగి పడేసిన మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. సేదతీరేందుకు అక్కడికి వస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

– ఖానాపూర్, జనవరి 5

కరాటే బెల్ట్ పరీక్షలు

సర్టిఫికెట్లతో విద్యార్థులు

భైంసా, జనవరి 5 : నిర్మల్ జిల్లా భైంసాలోని అన్నాభావు సాఠే భవనంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ నిర్మల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం కరాటే కలర్ బెల్ట్స్ గ్రేడింగ్ టెస్టులను నిర్వహించారు. ఇందులో భైంసా, బాసర, నర్సాపూర్(జీ), కుభీర్, తానూర్, లోకేశ్వరం మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొని జూనియర్ రెడ్, ఎల్లో, ఆరెంజ్, గ్రీన్ బెల్ట్స్ సర్టిఫికెట్లు అందుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కరాటే ఎగ్జామినర్ తేజేందర్‌సింగ్ బాటియా, నిర్మల్ జిల్లా కరాటే అధ్యక్షుడు కొండాజీ శ్రీకాంత్, కార్యదర్శి అమ్ముల భూషణ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహిళా శిక్షకురాలు మృణాలిని, భైంసా మార్షల్ ఆర్ట్స్ శిక్షకులు శ్రీరాముల సాయికృష్ణ, శివరాజ్ గౌడ్, అజయ్ నాయక్, రాజశ్రీ ప్రతిక్ష, అనూష, అనన్య, జ్ఞానతేజ్, శిక్షకులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి కృషి చేద్దాం

సమావేశానికి హాజరైన ఆలయ కమిటీ సభ్యులు

బోథ్, జనవరి 5: ఆదిలాబాద్ జిల్లా బోథ్ సమీపంలోని పెద్దర్లగుట్ట ఆంజనేయ స్వామి ఆలయాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేద్దామని సభ్యులు తీర్మానించారు. ఆదివారం ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ప్రాంగణంలో నవగ్రహ మండప నిర్మాణం, ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటు, గ్రావెల్ పోయించడంతో పాటు లెవలింగ్ పనులు చేయించాలని తీర్మానించారు. సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బోథ్‌లో పత్తి కొనుగోలు

రైతులు అమ్మకానికి తీసుకొచ్చిన పత్తి

బోథ్, జనవరి 5: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల్లో ఆదివారం వరకు 3,92,701.98 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి విఠల్ తెలిపారు. వివిధ గ్రామాల్లోని 22,895 మంది రైతులకు చెందిన పత్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. సీసీఐ ద్వారా 21,614 మంది రైతులకు చెందిన 3,73,376 క్వింటాళ్లు, ప్రైవేట్ వ్యాపారులు 1281 మంది రైతులకు చెందిన 19,325.97 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. బోథ్‌లోని స్వప్న జిన్నింగ్ మిల్లులో 59,794.31, రాఘవేంద్రలో 58,049.56, సాయిదత్తాలో 58,813.91, పొచ్చెరలోని సాయిబాబాలో 61,635.53, సోనాలలోని గురుసాహెబ్ చందాలో 69,378.65, నేరడిగొండలోని దర్శన్‌లో 65,704.05 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దు

మారథాన్ రన్ విజయకేతనాన్ని చూపిస్తున్న ఎస్ఐ శంకర్, డాక్టర్ కిరణ్ కుమార్ బృందం

దస్తురాబాద్,జనవరి 5 : యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎస్ఐ శంకర్, డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ నుంచి కడెం మీదుగా ఆదివారం దస్తురాబాద్ వరకు డాక్టర్ కిరణ్ కుమార్ బృందం మారథాన్ రన్ నిర్వహించారు. 29 కిలోమీటర్ల దూరం మరథాన్ రన్ నిర్వహించి మండల కేంద్రం వరకు చేరుకున్నారు. లక్ష్యాన్ని చేరుకొని డాక్టర్ కిరణ్ కుమార్ బృందం మారతన్ రన్ విజయకేతానాన్ని చూపించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించి, నష్టాలు వివరించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్‌కే జుబేర్, ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, హెచ్ఎం కోట వేణు, పోలీస్ సిబ్బంది, మారతన్ రన్ బృందం సభ్యులు రాపల్లి రాజుయాదవ్, రాజేందర్, అశోక్ కుమార్, అలిశెట్టి రవీందర్, ముషారఫ్, వెంకటరమణ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

తాంసి(భీంపూర్), జనవరి 5 : ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. తాంసి(కే), గొల్లఘూడ్, పెన్‌గంగ ప్రాంతం నుంచి ఇసుక తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేశారు. మైనింగ్ అధికారులకు సమాచారం అందించామని ఎస్ఐ కలీం అహ్మద్ తెలిపారు. దాడిలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత: మూడు ఆటోలు స్వాధీనం

ఎదులాపురం, జనవరి 5: ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 17 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని రూరల్ ఎస్ఐ ముజాహిద్ తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ మండలం చందా బైపాస్ సమీపంలో ఆదివారం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో పట్టణానికి చెందిన అర్షద్ ఖాన్, అర్బస్ ఖాన్, అక్రమ్ వేర్వేరుగా మూడు ఆటోల్లో ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న 17 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ఎదులాపురం,జనవరి 5 : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాములు అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు, ఇచ్చిన హామీలు, పెండింగ్ బిల్లులు, వేతనాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కుంటాల రాములు మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేలు ఇస్తామని హామీ అమలు చేయలేదన్నారు. అంగన్‌వాడీలకు ఏ విధంగానైతే గుడ్లు సరఫరా చేస్తున్నారో మధ్యాహ్న భోజన కార్మికులకు కూడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమలో సంఘం నాయకులు నాగమణి, గంగామణి, అనసూయ, పుష్ప, సౌందర్య, సుశీల, శశికళ, అనిత, లక్ష్మి, రేఖ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

ఇంద్రవెల్లి, జనవరి 5: ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఉట్నూర్ సీఐ మొగిలి సూచించారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోని పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ వారోత్సవాల్లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సీఐ మొగిలి మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటూ వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకొని డ్రైవింగ్ చేసే చట్టరీత్యా నేరమవుతుందన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సునీల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్, జనవరి 5 : వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నార్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రహీంపాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు, లైసన్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఇక్కడ పోలీసులు, ఆటో డ్రైవర్లు ఉన్నారు.

నాగోబా విద్యార్థి నిలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

ఇంద్రవెల్లి, జనవరి 5: వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాగోబా విద్యార్థి నిలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ నగేశ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం ఇంద్రవెల్లిలో నిర్వహించిన నాగోబా విద్యార్థి నిలయ వార్షికోత్సవ వేడుకలకు ఎంపీ నగేశ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారతీయ ప్రశీష్టణ తొలి సభ్యులు రామచంద్రయ్య, అఖిల భారతీయ ఉపాధ్యక్షుడు హెచ్‌కే నాగు, జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు, ఆవస అధ్యక్షుడు మారుతిపటేల్‌డోంగ్రే, జిల్లా అధ్యక్షుడు మెస్రం జంగు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చిట్యాల సుహాసినిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, బీజేపీ రాష్ట్ర నాయకుడు రాథోడ్ రితేశ్, మండలాధ్యక్షుడు రాజలింగు, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు సిడాం భీంరావ్, కనక తుకారాం, ఆర్కా ఖమ్ము, మెస్రం తుకారాం, కనక హనుమంత్‌రావ్, కోరెంగా సుంగుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ నగేశ్

ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 5 : నిర్మల్ ఉత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, నిర్మల్, ముథోల్ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రామారావు పటేల్, ఎస్పీ జానకిషర్మిల, కలెక్టర్ అభిలాష అభినవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లాకు చరిత్రకు సంబంధించిన వివరాలను ప్రొఫెసర్ డా.మురళి ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వివధ స్టాళ్లను ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్‌కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్‌మీనా, ఉపేంద్రరెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావుపటేల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

నేరడిగొండ, జనవరి 5 : యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం బుగ్గారం గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నాయకులు రాథోడ్ సురేందర్, లింబాజీ, సుభాష్, కృష్ణ, గులాబ్‌సింగ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రికెట్ ఆడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

భైంసా, జనవరి 5 : శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా భైంసాలోని సుభద్ర నిలయం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఖేల్‌కూద్ పోటీలు నిర్వహించారు. బహుమతుల ప్రదానోత్సవంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సుదర్శన్ పటేల్, డాక్టర్ దామోదర్ రెడ్డి, కృష్ణదాస్, దామోదర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

12న జిల్లా కమిటీ ఎన్నిక

ఉట్నూర్ రూరల్, జనవరి 5: ఈ నెల 12వ తేదీన ఆదివాసీ పురోహిత్ పర్దాన్ సమాజ్ సంఘ్ జిల్లా జనరల్ బాడీ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం గ్రామ పెద్ద మెస్రం మనోహర్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఎక్స్‌రోడ్‌లోని ఆదివాసీ హీరాసుక భవనంలో ఎన్నికలకు సన్నాహక సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నుకునే సమావేశానికి జిల్లాలోని మూడు డివిజన్ల సమాజ పెద్దలు, ఉద్యోగులు యువకులు, మహిళలు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో పర్దాన్ సమాజ్ పెద్దలు ఆర్క ఖమ్ము, ఆత్రం అనసూయ, గంగాసాగర్, మెస్రం కేశవ్‌రావ్, గేడం మారుతి, నిరంజన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మెస్రం మనోహర్

నేడు నేరడిగొండకు ఎమ్మెల్సీ కవిత

నేరడిగొండ, జనవరి 5 : మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం నేరడిగొండకు రానున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి తెలిపారు. ఆసిఫాబాద్‌లో నిర్వహించే కార్యక్రమానికి వెళ్తు నేరడిగొండలో ఆగనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు ఇక్కడికి రానున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రజావాణి రద్దు

ఎదులాపురం, జనవరి 5 : ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో ఈ నెల 6న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సూచించారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న నాయకులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 5 : దివ్యాంగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చట్టి సాయన్న అన్నారు. నిర్మల్‌లో ఆదివారం దివ్యాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇళ్లు, స్థలం లేని దివ్యాంగులను గుర్తించి వారికి స్థలం ఇస్తూ రూ. 10 లక్షలు ఇవ్వాలని కోరారు. ప్రతి మండలంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిర్మల్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా అట్టోలి సాయిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా సముద్రాల సత్యనారాయణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కోకన్వీనర్ కే ప్రవీణ్‌కుమార్, కార్యనిర్వహణ అధ్యక్షుడు టీ ముత్యం, కోశాధికారి భగవాన్, తానూరు మండలాధ్యక్షుడు భాస్కర్, చిన్నక్క, సౌమ్య, శాంతశివకల పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

రోడ్డు పనులు చేయిస్తున్న సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేశ్

బోథ్, జనవరి 5: ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని హనుమాన్ నగర్ రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు నిత్యం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం ఉమేశ్ తన సొంత ఖర్చుతో రోడ్డు మధ్యలో సిమెంట్ పైప్ వేయించి, మొరం వేయించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు రావుల శంకర్, కుమ్మరి రాజు, పుదారి నర్సయ్య, షేర కిషన్, లక్ష్మీనారాయణ, చాంద్ పాషా, చంద్రమోహన్, భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కాంబ్లే బాలాజీ

ఇంద్రవెల్లి, జనవరి 5 : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులతో హలో మాదిగ చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కాంబ్లే బాలాజీ పిలుపునిచ్చారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు 30 సంవత్సరాల నుంచి మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో పోరాటం సాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలాజీ, రాజన్న, మాధవ్, నర్సయ్య, నగేశ్, కిశోర్, దీపక్ పాల్గొన్నారు.

సన్మానం

సన్మానిస్తున్న మిత్ర మండలి సభ్యులు

భైంసా, జనవరి 5 : నిర్మల్ జిల్లా భైంసాలోని కోర్బగల్లిలో తాలూకా మున్నూరు కాపు సంఘంలో ఆదివారం మున్నూరు కాపు మిత్ర మండలి ఆధ్వర్యంలో బంగారు, వెండి అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీకాంత్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు మిత్రమండలి అధ్యక్షుడు గాలి రవి, ప్రధాన కార్యదర్శి గజ్జారాం, కోశాధికారి వినోద్, మహేశ్, విద్యాదర్ పాల్గొన్నారు.

ఓంకార్ యూత్ కార్యవర్గం ఎన్నిక

సోన్, జనవరి 5: నిర్మల్‌లోని వెంకటాద్రిపేట్ కాలనీకి చెందిన ఓంకార్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూన శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా చుక్క శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బీమ్ గజేందర్, కోశాధికారిగా కూన శ్రీనివాస్, సహా కోశాధికారిగా నేల రమేశ్, సలహా సభ్యులుగా చుక్క రమేశ్, జీ సంతోష్, మంగారపు రంజిత్, ద్యావరశెట్టి వేణుగోపాల్‌ను ఎన్నుకున్నట్లు కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఓంకార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దు

ఉట్నూర్ రూరల్, జనవరి 5 : రాత్రి సమయంలో చెక్ పోస్టు వద్ద ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శనివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ చెక్ పోస్టు వద్ద టైగర్ జోన్ నిబంధనల ప్రకారం వాహనాలను అటవీ శాఖ అధికారులు నిలిపివేయడంతో ప్రయాణికులు చలిలో ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాత్రి 12 గంటలకు చెక్‌పోస్టు వద్దకు చేరుకొని అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. టైగర్ జోన్‌లో నిబంధనలు ఉన్నప్పటికీ కొత్త నిబంధనలు ప్రవేశపెట్టి ప్రజలను ఇబ్బందులు పెట్టకూడదని అన్నారు. పెద్ద వాహనాలు కాకుండా చిన్న వాహనాలను ఆపకూడదని చెప్పడంతో చెక్‌పోస్టు సిబ్బంది విడిచిపెట్టారు. తమకు సహాయం చేసినందుకు ప్రయాణికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి

గ్రామస్తులతో మాట్లాడుతున్న రాజన్న

ఉట్నూర్ రూరల్, జనవరి 5 : నాయక్‌పోడ్ సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆదివాసీ నాయక్‌పోడ్ సాంస్కృతిక కాళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేసినేని రాజయ్య అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఘన్‌పూర్ గ్రామంలో నాయక్‌పోడ్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లాలో కమిటీలు ఎన్నుకొని సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామంలో నూతన కమిటీ సభ్యులుగా సురంగి జాడన్న, సీపెల్లి రాజన్న, దోసండ్ల రాజేందర్, రాజమణి, బోసాని ఎల్లవ్వను ఎన్నుకున్నారు.